
https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



శుక్రవారం / ఆగస్టు 26/ 2022

https://vijayamdaily.com



## పర్యావరణ పరిరక్షణ
# మనందరి బాధ్యత

- మట్టి విగ్రహాలను ప్రతిష్టిద్దాం.. రసాయనిక రంగులను నిషేద్దాం
- పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 25(విజయంన్యూస్):** పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలని, ప్రజలందరూ స్వచ్ఛంధంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ నెల 31న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనపు ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ ప్రజా సమావేశ

- మిగతా 2లో



# ఆకట్టుకుంటున్న మట్టి వినాయకులు



## అన్ని తానైన తుమ్మల

వివరాలు 03లో..

### శ్రమకు తగిన ఫలితం కూడా రావడం లేదంటున్న నిర్వాహకులు
### పర్యావరణ పరిరక్షణ కోసం మట్టివిగ్రహాలు పెట్టాలంటున్న అధికారులు

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 25(విజయంన్యూస్):** లంబోదరుడి దర్శనంకు వేళ అయ్యింది.. అతి కొద్ది రోజుల్లోనే వినాయక చవితి వేడుకలను భక్తులు నిర్వహించనున్నారు. ఈనెల 31న వినాయక చవితి పర్వదినం ఉండగా, ఆ రోజు వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రుల పాటు ప్రత్యేకంగా పూజలు చేయనున్నారు. ఆ 9 రోజులు అన్ని వీధుల్లో సందడి నెలకొంటుంది. అయితే ప్రస్తుతం పెడుతున్న వినాయక విగ్రహాలు రసాయనిక రంగులతో తయారు చేసే విగ్రహాలు కావడం వల్ల కాలుష్యం పెరిగిపోతున్న పరిస్థితి ఉంది. దీంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడింది. జీవన స్థితిగతుల్లో మార్పులు వస్తున్నాయి.. అందుకే ప్రభుత్వం, అధికారులు చొరవ చూపిస్తున్నారు. కాలుష్యనివారణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని అధికారులు గణేష్ ఉత్సవ కమిటీలను కోరుతున్నారు. ఇప్పటికే గడిచిన మూడేళ్ల నుంచి విపరీతంగా ప్రచారం

- మిగతా 3లో

## ప్రభుత్వ సంక్షేమ పథకాల
# ఆర్థిక చేయూతను లబ్దిదారులకు అందజేయాలి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 25(విజయంన్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆర్థిక చేయూతను లబ్దిదారులకు అందించేందుకు వార్షిక లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేరుకోవాలనిజిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజా సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ కన్సల్టేటీవ్, డిస్ట్రిక్ లెవల్ రివ్యూ కమిటీ సమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సర వార్షిక లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిపై కలెక్టర్ సమీక్షించి బ్యాంకర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పోరేషన్, ట్రైకార్, పి.ఎం.ఇ.జి.పి, పాల ఉత్పత్తి యూనిట్ల వంటి పయిలెట్ ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి యూనిట్లన్నీ సకాలంలో గ్రౌండింగ్ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని

- మిగతా 2లో





# పేదలకు ఎంపీ నామ ఆర్థిక భరోసా

- **నామ చొరవతో భారీగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు**
- **నామ చొరవతో పండుగలా చెక్కుల పంపిణీ**
- **106 మందికి రూ 36,54,300 విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
- **చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వెల్లడి**

**ఖమ్మం ఆగస్ట్ 25(విజయంన్యూస్):** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవ, అవిరళ కృషి, స్థానిక నాయకత్వం కష్టంతో సీఎంఆర్ఎఫ్ కింద పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవ, స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన 106 మందికి మంజూరైన రూ.36,54,300 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మెచ్చా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ పేదలను సీయంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు పేదల పక్షపాతిగా మారారని అన్నారు. నామ ప్రత్యేక చొరవ, కృషి వల్ల నేడు పండుగ వాతావరణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంచుకుంటున్నామని తెలిపారు. అశ్వారావుపేట నియోజక వర్గంలోని అశ్వారా వుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన 76 మందికి నామ కృషితో రూ.27, 88,300 విలువైన చెక్కులు మంజూరయ్యాయని, వీటిని పేదలకు అందజేశామని తెలిపారు. పేదల వద్దకే వెళ్లి చెక్కులను అందజేయాలని నామ ఆదేశించారని చెప్పారు.ఎంపీ నామ పేదలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఆపదలో ఆర్థికంగా ఆదుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ అశ్వారావుపేట మండల జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు, వైస్ ఎంపీపీ ఫణీంద్ర, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు జూపల్లి రమేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంపూర్ణ , మాటూరి మోహన్, దమ్మపేట మండలం నుంచి ఎంపీపీ సోయం ప్రసాద్, దిశా కమిటీ సభ్యుడు గారపాటి సూర్య నారాయణ, సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, పార్టీ నాయకులు జారే ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు వేంపాటి భరత్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధార యుగంధర్, ములకలపల్లి ఎంపీపీ మెట్ల నాగమణి, మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, సర్పంచి కారం సుధీర్ ,చంద్రుగొండ మండల ఉపాధ్యక్షులు ఉప్పునూతల ఏడుకొండలు, భూపతి రమేష్, అబ్బాస్ ఆలీ, అన్నపురెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షులు , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆర్థిక చేయూతను లబ్దిదారులకు అందజేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ అన్నారు. అదేవిధంగ పంట రుణాల త్రైమాసికంలో సాధించిన లక్ష్యంలో పురోగతి చాలా తక్కువగా ఉందని, కిసాన్ క్రెడిట్ కార్డు పథకం క్రింద పంట రుణాల మంజూరును మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. దీనితో పాటు నూతనంగా ఏర్పడిన 169 గ్రామ పంచాయితీలలోని జాబ్ కార్డులు కలిగిన 'ఉపాధి హామీ కూలీలకు వేతనం పొందేందుకు గాను బ్యాంకు ఖాతాలను త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రైతుబంధు, ఆసర పింఛన్లు, కళ్యాణలక్ష్మీ షాదిముబారక్ వంటి పథకాల ఆర్థిక లబ్దిని ఎట్టి పరిస్థితుల్లోను బ్యాంకర్లు నిలిపివేయరాదని వెంటనే లబ్దిదారులకు చెల్లింపులు జరగాలని ఆయన అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం యాక్షన్ ప్లాన్ ప్రకారం జూన్ నెలాఖరు నాటికి వివిధ రంగాలకు సంబంధించి 5880.60 కోట్ల లక్ష్యానికి గాను 2352.90 కోట్లు 40 శాతం పురోగతి సాధించడం జరిగిందని, పంట రుణాలు, సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, విద్యా, గృహరుణాలు, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర సెక్టార్లకు సంబంధించిన వార్షిక లక్ష్యాలను నిర్దేశించిన ప్రకారం సకాలంలో పూర్తి చేయలని బ్యాంకర్లను కలెక్టర్ కోరారు. లీడ్ బ్యాంక్ మేనేజర్

ఏ.శ్రీనివాస్ రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ ఆఫీసర్ అనిల్ కుమార్ కల్ బోరే, ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ ఎస్.నరేందర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ.జి.ఎం ఏ.రాజశేఖరం, ఏ.పి.జి.వి.బి చీఫ్ మేనేజర్ ఎం.దేవెందర్, డి.సి.సి.బి జి.ఎం. జి.వి ఉషశ్రీ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా పరిషత్ సీ.ఇ.ఓ వి.వి.అప్పారావు, సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, ఏలూరి శ్రీనివాసరావు, కృష్ణనాయక్, మహ్మూది, సంబంధిత శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు తదితరుల సమావేశంలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, స్థంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం అనుభవాలను పరిగణలోకి తీసుకొని ఈ సంవత్సరం మరింత మెరుగైన ఏర్పాట్లకై సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 31 న వినాయకచవితి సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించి, నవరాత్రి ఉత్సవాల అనంతరం సెప్టెంబరు 10 వ తేదీన నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయించిన మేరకు, మండపాల ఏర్పాటుకు గాను పోలీసు, సౌండ్ సిమ్, లైటింగ్, తదితర వసతులకై ఆయా మండపాల, ఉత్సవ కమిటీ బాధ్యులు ముందస్తు గాను అనుమతి పొందాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకై కేవలం మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించే విధంగా ఉత్సవ కమిటీలు ప్రజలను చైతన్యపర్చి ప్రోత్సహించాలన్నారు. ప్రతిష్టించిన మట్టి విగ్రహాలలో అతి పెద్ద, అతి ఉత్తమమైన మట్టి విగ్రహాలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నగరంలోని మున్నేరు. ప్రకాష్ నగర్ రెండు ప్రాంతాలలో గణేష్ నిమజ్జనం ఉంటుందని, అందుకనుగుణంగా ఆయా ప్రాంతాలకు విగ్రహాలను నిమజ్జనం కొరకు తరలించేందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో పారిశుధ్యం, త్రాగునీరు, లైటింగ్, బారికేడింగ్, నిమజ్జన ప్లాట్ ఫామ్స్ క్రేన్స్ తదితర ఏర్పాట్లను నగరపాలక సంస్థ ద్వారా చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాలలో గజఈతగాళ్ళను సిద్ధం ఉంచాలని, అగ్ని ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని, మత్స్య, అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వినాయక విగ్రహాల మండపాల వద్ద అగ్నిప్రమాదాలు సంభవించకుండా తరచుగా తణిఖీ చేపట్టాలని అదేవిధంగా నిమజ్జన ప్రదేశాలలో సరపడా లైటింగ్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం రోజన 24 గంటల పాటు మద్యం షాపులను పూర్తిగా మూసివేయాలని, ఎక్సైజ్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు చేసి అంబులెన్లను అందుబాటులో ఉంచాలని వైద్యశాఖాధికారులను కలెక్టర్ఆ దేశించారు. ఖమ్మం నగరంతో పాటు వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీ పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు.నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సహకారంతో మరింత మెరుగైన వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లను చేపడ్తామన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్టించే విధంగా ప్రోత్సహిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పోలీసు వారి రూట్ మ్యాపును ముందస్తుగానే అందించిన యెడల అట్టి రూట్ మ్యాప్ ప్రకారం, విద్యుత్ పనులు, పారిశుధ్య, త్రాగునీటి వసతి తదితర ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, దీనితో పాటు నిమజ్జనం రోజున మున్సిపల్ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది సహకారంతో ఉదయం 10 గంటల నుండే విగ్రహాల తరలింపుకు తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఏ.సి.పిలు ప్రసన్నకుమార్, రామోజీరమేష్, విద్యుత్ శాఖ ఎస్.ఇ ఎ.సురేందర్, ఆర్.అండ్.బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు జి.రాధిక, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, పంచాయితీరాజ్ ఇ.ఇ కె.వి.కె.శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎ.మాలతీ, రవాణా శాఖ అధికారి టి.కిషన్ రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి టి.వెంకటేశం, వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్లు ఎన్. వెంకటపతిరాజు, ఎ.రమాదేవి, కె.సుజాత, ఖమ్మం, కల్లూరు ఆర్.డి.ఓలు రవీంధ్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి డి.ఆంజనేయస్వామి, స్థంభాద్రిఉత్సవకమిటీ చైర్మన్ వినోదలహోటీ, కన్వినర్ కె.ప్రసన్నకృష్ణ, సెక్రటరీ కె.విజయపాల్ రెడ్డి, జి. విద్యాసాగర్, వి.సుధాకర్, పి.వి.చంద్రశేఖర్, టి.సీతారామశాస్త్రీ, తహాశీల్దార్లు శైలజ, ఎన్.అరుణ, ఆర్. రాంబాబు, టి.సుమ, శ్రీనివాసరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# ఆకట్టుకుంటున్న మట్టి వినాయకులు





(మొదటి పేజీ తరువాయి)

చేస్తుండగా మట్టి విగ్రహాలు అందుబాటులో లేకపోవడం వల్ల తప్పని పరిస్థితిల్లో భక్తులు రసాయనిక రంగులు వేసిన విగ్రహాలను ప్రతిష్టిస్తున్న పరిస్థితి ఉంది. అయితేఈ ఏడాది మాత్రం భక్తుల కోసం కొందరు వినాయక విగ్రహాలను తయారు చేసే వారు మట్టి విగ్రహాలను తయారు చేసి సిద్దంగా ఉంచారు. ఖమ్మం నగరం లో గట్టయ్య సెంటర్ టి.డి.పి ఆఫీస్ ప్రాంతం లో పర్యావరణ హితమైన మట్టి వినాయకుడి విగ్రహాలను తయారీ అమ్మకాలు చేస్తున్నామని కావ్య మట్టి వినాయకుల తయారీ దారుడు దునుకు నరసింహారావు అన్నారు. ఈ సంవత్సరం 3 ఇంచుల నుండి 8అడుగుల మట్టి విగ్రహాలను వివిధ ఆకారాలతో వెరైటీ డిజైన్లతో కోల్కతా ఒండ్రు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ఖమ్మం ప్రాంతానికి తీసుకొచ్చి గత పది సంవత్సరాల నుండి విక్రయిస్తున్నాని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అలాగే మారుమూల ప్రాంతాల నుండి కస్టమర్లు వచ్చి ఎక్కువగా కొనడం జరుగుతుందని పేర్కొన్నారు.

ప్రజలకు కూడా మట్టి విగ్రహాలపై ఎంతో ఆసక్తి కనపరుస్తున్నారని అన్నారు. తన ప్రత్యేకత కోల్కతా ఒండ్రు మట్టితో తయారు చేసిన మట్టి విగ్రహాలను అమ్మడమని దీని వలన ఫినిషింగ్ స్మూతుగా చాలా ముచ్చటగా ఆకర్షించే విధంగా ఉంటాయని, అలాగే నీటిలో తొందరగా కరుగుతాయని తెలిపారు. రంగు రంగుల విగ్రహాలు మనకొద్దు మట్టి గణపతే ముద్దు. మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం. మట్టి విగ్రహాలే మేలు.

ప్లాస్టర్ ఆఫ్ పారీస్ తో హాని అన్నారు. అలాగే తక్కువ ధరల్లో కూడా మట్టి విగ్రహాలు లభిస్తాయని చెబుతున్నాడు.

## రసాయనిక విగ్రహాలతో నష్టాలు

ఖమ్మం జిల్లాలో సుమారు 5వేలకు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం జరుగుతుంది. అవి మొత్తం రసాయనిక రంగులతో తయారు చేసినవే. అయితే రసాయనిక రంగుల వల్లన అనేక నష్టాలు ఉన్నాయని పర్యావరణ పరిరక్షణ శాఖాధికారులు చెబుతున్నారు. అత్యంత విషంతో కూడిన రసాయనిక రంగులను వాడుతున్నారని పలువురు చెబుతున్నారు. ఆ రంగులు కల్గిన విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల గాలి వచ్చిప్పుడు ఆ రసాయనిక రంగు మనుషుల గొంతులోకి వెళ్లి అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. అలాగే ఆ విగ్రహాన్ని నీళ్లలో నిమగ్జనం చేయడం వల్ల ఆ నీరంతా రసాయనికం అవుతుంది.. అంటే మందునీరుగా మారిపోతుంది. ఆ నీటిని మనమంతా తాగే పరిస్థితి ఉంది. రసాయనిక రంగులు సుమారు 3 నెలల నుంచి 5 నెలల వరకు నీటిలోనే కలిసిపోతాయని, మనుషుల పొట్టలోకి వెళ్లిన తరువాత కడుపులో పెగులకు పట్టుకుని వదిలిపెట్టదని, తద్వారా మనుషులు అనేక రోగాల భారీన పడుతుంటారని అధికారులు చెబుతున్నారు. అలాగే చెరువులు పూడిపోయే పరిస్థితి రావడం, విగ్రహాలు వేసిన వద్ద ఇనుప సామాగ్రి ఉండి అక్కడ లోతట్టు చేసే అవకాశం లేకపోవడం జరుగుతుంది. ఇలా అనేక అనార్ధాలకు నిలయంగా మారినట్లు పలువురు అభిప్రాయపడు తున్నారు.

## మట్టి విగ్రహల వల్ల ప్రయోజనాలు

మట్టి విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అందులో పర్యావరణ పరిరక్షణ మానవ మనుగడకు చాలా అవసరమైంది అది. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల నీళ్లల్లో నిమజ్జనం చేస్తే విగ్రహం మట్టి మొత్తం నీటిలో కరిగిపోతుంది. చెరువు లోతట్టుకు వెళ్లిపోతుంది. ఎలాంటి కలుషితం ఉండదు.వాతావరణం కలుషితం కాదు. అధికారులకు పెద్దగా పని ఉండదు.

## మట్టివిగ్రహాలనే ప్రతిష్టిద్దాం

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టిద్దామని జిల్లా కలెక్టర్ భక్తలను కోరుతున్నారు. ఇప్పటికే ఆయన జిల్లాలోని అన్నిశాఖలాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మట్టి విగ్రహాలను ఎక్కువగా ప్రతిష్టించే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. అలాగే భక్తులు కూడా మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఎక్కువ మక్కువ చూపాలని కోరారు. మరీ భక్తులు మట్టి విగ్రహాలను ప్రతిష్టిస్తారా..? వేచి చూద్దాం..

# అన్ని తానైన తుమ్మల

- తమ్మినేని కృష్ణయ్య విగ్రహాన్ని అవిష్కరించిన మాజీ మంత్రి
- కన్నీటి పర్యంతం నడుమ ముగిసిన తమ్మినేని కృష్ణయ్య దశదినకర్మ
- నివాళ్లు అర్పించిన అన్ని పార్టీల నాయకులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- నివాళ్ల నుంచి భోజనాల వరకు అక్కడే ఉండి పర్యవేక్షణ
- జనంతో కలిసి భోజనం చేసిన తుమ్మల
- తెల్దారుపల్లిలో కొనసాగుతున్న బందోబస్తు

**ఖమ్మంరూరల్,ఆగస్టు 25(విజయంన్యూస్):** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు, టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య దశదినకర్మ కార్యక్రమం గురువారం చాలా ప్రశాంతంగా ముగిసింది. వేలాధి ప్రజల సమక్షంలో ఆయన దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. కన్నీటి పర్వంతం నడుమ దశదినకర్మలు పూర్తైయ్యాయి.. ఎలాంటి అవాంచనీయ



సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందదోబస్తును నిర్వహించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవం రోజున జెండాను అవిష్కరించి తిరిగి ఇంటికి వస్తున్న ఖమ్మం రూరల్ మండలం, తెల్దారుపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్యను ఆ గ్రామానికి చెందిన కొంతమంది దుండగులు అతి కీరాతకంగా హతమార్చారు. మోటర్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న తమ్మినేని కృష్ణయ్యను ఆటోతో యాక్సిండెంట్ చేసి కత్తులతో దాడి చేసి హత్య చేశారు. దీంతో ఈ సంఘటన సంచలనమైంది.. ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. అధికారపార్టీకి చెందిన, కీలక నేత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు తమ్మినేని కృష్ణయ్య హత్య అనే సమాచారం ఖమ్మం జిల్లా ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపడేవిధంగా చేసింది. ఈ సంఘటనతో పోలీసులు అప్రమత్తమై గ్రామంలో 144 సెక్షన్ అమలు చేశారు. వందలాధి మంది పోలీసులను బందోబస్తుగా నిర్వహించారు. ఇప్పటికి 144 కోనసాగుతూనే ఉంది. కాగా తమ్మినేని కృష్ణయ్యను హత్య చేసిన 8మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్ కు తరలించారు.

## వందలాది మంది నివాళ్లు

తమ్మినేని కృష్ణయ్య దశదినకర్మ కార్యక్రమం ఆయన స్వగ్రామం తెల్దారుపల్లిలో కన్నీటి పర్వంతం నడుమ జరిగింది. వేలాధి మంది జనం తరలివచ్చి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. దశదినకర్మ జరుగుతుంటే, విగ్రహాన్ని అవిష్కరిస్తుంటే అక్కడ చూసేందుకు వచ్చిన జనం కన్నీరుము న్నీరైయ్యారు. వేలాధి మంది జనం నివాళ్లు అర్పించారు.



అనంతరం ఏర్పాటు చేసిన బోజన శాలకు వెళ్లి ఆయన్ను తలచుకుంటు భోజనాలు చేయడం గమనర్హం.

## విగ్రహాన్ని అవిష్కరించిన తుమ్మల

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన ప్రధాన అనుచరుడైన తమ్మినేని కృష్ణయ్య దశదిన కార్యక్రమం సందర్భంగా ఆయన ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఆ సమయంలో తుమ్మల నాగేశ్వరరావు ఒక్కసారిగా బావోద్వేగానికి లోనైయ్యారు. కుటుంబ



సభ్యుల రోధనలు మిన్నంటాయి.. చూసేవారు కూడా కన్నీరుమున్నీరైయ్యారు. కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓదార్చారు. ఇక దశదిన కార్యక్రమ ఏర్పాట్లను అన్ని తానై దగ్గరుండి పనులను పర్యవేక్షణ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భోజనాల వద్దనే ఉంటూ పార్టీ నాయకత్వాన్ని కదిలిస్తూ పనులు చేపట్టారు. తెల్దారుపల్లికి వచ్చే ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. వచ్చినవారందరికి భోజనాలు సరపడే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచనలు సలహాలను అందించారు. ఆయన వెంట జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, సాధు రమేష్ రెడ్డి, రామసహాయం వెంకట్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, బండిజగదీష్, రమేష్, మాదాసు ఉపేందర్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కేశవరెడ్డి, ఆశోక్, అర్వపల్లి జనార్ధన్, కొండా మహిపాల్, ఆశోక్, హుస్సెన్ తదితరులు ఆయనతోనే ఉన్నారు. అందరు కలిసి జనంలోనే భోజనం చేశారు. అందర్ని అప్యాయతగా పలకరించారు. రోదిస్తున్నవారిని ఓదార్చారు.

## పోలీసుల భారీ బందోబస్తు

తెల్దారుపల్లి గ్రామంలో తమ్మినేని కృష్ణయ్య దశదిన కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమైయ్యారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు వందలాధి మంది పోలీసులతో తెల్దారుపల్లిలో ప్రతివీధికి పోలీసులు గస్తీకాచారు.అయితే ఎలాంటి చిన్న సంఘటన చోటు చేసుకోకుండా దశదినకర్మ కార్యక్రమం ముగిసింది.








## రక్త దానం చేసిన నవీన్ బాబు ఆర్మీ సభ్యులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 25(విజయం న్యూస్):** హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ నందు అత్యవసర పరిస్థితిలో హార్ట్ ఆపరేషన్ కొరకు బ్లడ్ అవసరం కాగా పేషెంట్ బంధువులు నవీన్ బాబు ఆర్మీని ఆశ్రయించగా నవీన్ బాబు ఆర్మీ సభ్యులైన రెడ్డిపాలెం కు చెందిన కంది కొండా రెడ్డి,సారపాక కు చెందిన బత్తుల రాజేష్ వెంట్టనే స్పందించి హైదరాబాద్ చేరుకొని నవీన్ బాబు ఆర్మీ తరపున రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పేషెంట్ తరపు బంధువులు మాట్లాడుతు నవీన్ బాబు ఆర్మీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరికి ఎప్పటికి రుణపడి ఉంటామని అన్నారు.

## రోటరీ సేవలు అభినందనీయం

### విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**బూర్గంపహాడ్, ఆగస్టు 25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల, సాయిరాం పాఠశాల ఆవరణలో ఐటీసీ అనుబంధ సంస్థ అయినా " రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర " ఆధ్వర్యంలో బుధవారం వరద సమయంలో పాఠ్యపుస్తకాలు




కోల్పోయిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం రోటరీ టీఎస్ భాస్కరరావు మాట్లాడుతూ తాము చేస్తున్న సేవలు గురించి, వారి వెనక ఉన్న దాతల కృషి గురించి కోనియాడారు. ఈ కార్యక్రమానికి దాతగా చిత్తరంజన్ ధర్ 20 వేల రూపాయల విలువ గల పాఠ్య పుస్తకాలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు టి.ఎస్. భాస్కర్ రావు, కార్యదర్శి డాక్టర్ టి విజయ్ కుమార్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. చంద్రశేఖర రావు, గిరీష్, భాష, ఖాదర్, శ్రీరామ్,రొట్రాక్ట్ నీలి మురళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆధ్వర్యంలో సన్మానం

### వరద సమయంలో తమకు చేసిన సహాయం కి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ కార్యదర్శి, సిబ్బంది,బాసప్ప రమేష్, ప్రశాంత్ నాయుడుకి సన్మానం

**బూర్గంపహాడ్, ఆగస్టు 25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక బసప్ప క్యాంపు లో స్థానిక మహిళల ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి మహేష్ ,స్థానిక ప్రముఖ కాంట్రాక్టర్ బసప్ప రమేష్, ప్రశాంత్ నాయుడు ల, పంచాయతీ సిబ్బందికి తదితరులకు మహిళలు శాలువా కప్పి ప్రోత్సాహక మోమంటో అందజేసి సన్మానించారు.గోదావరి వరద ప్రాంతాల్లో జనం ఇబ్బందుల్లో ఉండగా వారిని తరలించడానికి, పునరావాస



కేంద్రాలు ఏర్పాటు చేసి అన్నిరకాలుగా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నుంచి సన్మానం జరిగినందుకు ఆనందం వక్తం చేశారు.అనంతరం ముజికల్ చైర్ పోటీ లు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన ఆకాంక్ష, లకుమ దేవి, నాగ లక్ష్మి కి అతిథుల చేతుల మీద గా బహుమతులు అందజేశారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌లాంటి వారితో సమాజానికే ముప్పు

### ఆయన వాఖ్యలను ఖడించిన జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 25(విజయంన్యూస్):** ఎమ్మెల్యే రాజసింగ్ వాఖ్యలను ఖడించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ ఖండించారు. ఆయనలాంటి వారి వల్ల స్వేచ్ఛగా ఉండాల్సిన దేశప్రజలు ఇలాంటి దౌర్భాగ్య నాయకత్వం వల్ల సమాజానికే ముప్పు వాటిళ్లుతుందని వారు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సద్భాద్భావ వాతవరణంలో ప్రపంచ దేశాలతో పోటీ పడి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాదించాలని యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, శాంతియుత, ప్రశాంత వాతావరణం ఉన్న తెలంగాణలో మత ఆలజడులు సృష్టిం చేందుకు బీజేపీ నాయకత్వం తెలంగాణ పై మిడతల దండు దాడి చేసినట్టు చేస్తుందని వారు ద్వజమెత్తారు. బీజేపీ నాయకుల తీరు దేశ సమైఖ్యత సమగ్రత లౌకిక వాదానికి పెను ప్రమాదంగా మారిందని మండిపడ్డారు .బీజేపీ అనుసరిస్తున్న మత విభజన రాజకీయాలతో దేశం కల్లోలం అవుతుందని కాంగ్రెస్ నేతలు ఎప్పటి నుంచో చెప్తున్నారని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తల దించుకునే విధంగా, తెలంగాణ ప్రశాంత వాతావరణాన్ని కల్లోలం చేసే విధంగా ఉన్నాయని గుర్తుచేశారు. రాజాసింగ్ వ్యాఖ్యలు శాసన సభ్యులు మాట్లాడాల్సిన మాటల్లాగా లేవు జుగుప్సకరంగా సమాజంలో మత కల్లోలాలు రెచ్చగొట్టే విధంగా అల్లర్లకు దారి తీసే విధంగా ఉన్నాయి. సమాజ హితం దృష్యా రాజాసింగ్‌ను ప్రభుత్వం కట్టడి చేయాలన్నారు. ఎవరి మతాన్ని వారు గౌరవించుకుంటు ఇతరుల మతాన్ని గౌరవించాలి. కానీ ఇందుకు భిన్నంగా రాజాసింగ్ వ్యాఖ్యలు ఉన్నందున భారత రాజ్యాంగం, చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సమాజహితానికి నష్టం వాటిల్లే విధంగా మత కల్లోలాలకు దారి తీసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యాలు చేస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్ ను సమాజం నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉదందని ద్వజమెత్తారు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే జరిగే నష్టానికి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు గతంలో దళితుల అలవాట్లు వారు తినే ఆహార పదార్ధాలపై అనుచిత వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలు కూడా దెబ్బతినడానికి కారణం అయ్యాడనీ, భారత రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పరిపాలన చేస్తున్న బీజేపీ పాలకులు రాజ్యాంగ



విలువలను కాపాడేవిదంగా చిత్తశుద్ధితో రాజాసింగ్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నాటకమాడినట్టుగా వ్యవహరిస్తే ప్రజలు బీజేపీని క్షమించరని అన్నారు. సమాజానికి మార్గదర్శిగా ఉండే వ్యక్తులను మాత్రమే ప్రజా నాయకులుగా ఎంచుకోవాలన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడే వారిని దూరం పెట్టి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజాసింగ్ కాదు ఎవ్వరు మాట్లాడిన సభ్య సమాజం కట్టడి చేసే విధంగా ప్రభుత్వం చర్యలుండాలి. రాజకీయ లబ్ది కోసం కొంత మంది తమ పరిధిని దాటి రెచ్చగొట్టే వ్యాఖ్యాలు చేస్తున్నారు. ప్రజలకు మార్గదర్శకులుగా దిక్సూచిగా ఉండాల్సిన నాయకులు మాట్లాడే బాషా అదర్శంగా ఉండాలి. కానీ కొంత మంది దీనికి భిన్నంగా బాష వాడుతున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల యంయల్ సి అభ్యర్థిగా పోటీ చేసిన రాయల నాగేశ్వరావు, రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ దాసరి దానియల్, రాష్ట్ర యటి సెల్ ఉపాధ్యక్షులు మాణోత్ రాందాస్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, ముడుముంతల గంగారాజు యాదవ్, నగర కాంగ్రెస్ నాయకులు బెడద సత్యానారాయణ, పాలకూర్తి నాగేశ్వరావు, గాదర్ బాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

## తల్లి మరణంతో దిక్కు తోచని స్థితిలో చిన్నారులు

### అంధకారంలో బాలికల భవిష్యత్

### దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న బాలికలు





**బూర్గంపహాడ్,ఆగస్టు 25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కట్కోజు శశికళ (25) తెల్లవారుజామున విష జ్వరంతో మృతి చెందింది. ఆమెకు పూజిత 12సంవత్సరాలు,భవ్య 11 సంవత్సరాలు కలిగిన ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. మృతురాలు భర్త రాజశేఖరా చారి,వీరిది అతి నిరుపేద కుటుంబం కావడంతో కనీస వైద్యానికి కూడా నోచుకోని పరిస్థితిలో పక్కన ఉన్న కొందరు ఆర్థిక సహాయం అందించి వైద్య నిమిత్తం ఖమ్మం తరలించి వైద్యం అందిస్తున్న తరుణంలో బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. భర్త గతంలో తాపీ పని చేసుకుంటూ ఉండేవాడు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో పని చేయకుండా మద్యానికి బానిస కావడంతో పిల్లలిద్దరూ ఆలనా పాలన అంతా తల్లి శశికళ పూర్తి బాధ్యతలు మీదేసుకొని కూలి పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఆ కుటుంబంలో విధి వెక్కిరించి కంటికి రెప్పలా కాపాడుకునే కన్నతల్లి కళ్లెదురు మృతి చెందడంతో ఆ ఇద్దరి చిన్నారుల భవిష్యత్తు అంధకారంగా మారింది. ఏ కష్టం తెలియకుండా పెంచి పోషిస్తూ చదివించుకుంటూ ఉన్న మాతృమూర్తి మరణించడంతో పిల్లల ఆలనా పాలన చూసే దిక్కు ఎవరు అంటూ పలువురు వారిని చూసి అయ్యో పాపం అంటూ కన్నీటిని రాలుస్తున్నరు. ఆ చిన్నారులు ఇద్దరికి ఆర్థిక చేయూతను అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, మానవత్వం కలిగిన మహనీయులను వారి బంధువులు వేడుకుంటున్నారు. చిన్నారులకు చేయూతనిద్ధం రండి.. అంటూ వేడుకుంటూ దయగల దాతలు తమ దాతృత్వాన్ని చాటుకోవాలని ,మానవత్వంతో ఆలోచించి ముందుకు రావాలని వేడుకుంటూన్నారు. సాయం చేయదలచిన వారు 63003 98268 ఈ నెంబర్ కి ఫోన్ పే చేయగలరు.(గంటా కిట్టు).

## గుడ్ మార్నింగ్ అమెర్థ కార్యక్రమంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్నా టిఆర్ఎస్ నేతలు

**అశ్వాపురం ఆగస్టు 25 (విజమ్ న్యూస్):** ఈ రోజు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనల మేరకు గుడ్ మార్నింగ్ అమెర్థ కార్యక్రమంలో భాగంగా కొర్సవారిగూడెంలో పర్యటించి టిఆర్ఎస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ అక్కడక్కడా నెలకొన్న కొన్ని సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియపరచి పరిష్కారిస్తున్న అమెర్థ పంచాయితీ గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోదుగు వంశీ, ప్రధాన కార్యదర్శి ఇరుగు నాగారాజు. వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తూ, సమస్యలను అడిగి తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ద్వారా సమస్యలను పరిష్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమెర్థ పంచాయితీ గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోదుగు వంశీ, ప్రధాన కార్యదర్శి ఇరుగు నాగారాజు, మేకల సతీష్, ప్రణయ్, కళ్యాణ్, మల్లేష్, రంజీత్, దీలిప్ తదితరులు పాల్గొన్నారు.





## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

### అవగాహన కల్పించిన కానిస్టేబుల్ బాలాజీ..

**తల్లాడ ఆగస్టు 25 విజయం న్యూస్:** ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై పి. సురేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల గురువారం అవగాహన కల్పించారు. తల్లాడ పోలీస్ కానిస్టేబుల్ బాలాజీ అన్నారుగూడెంలో గ్రామ యువకులకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, కొందరు సెల్ ఫోన్ ద్వారా సైబర్ నేరాలు పాల్పడుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా యువకులు అధికంగా సెల్ ఫోన్లు అవసరం మేరకే వాడుకోవాలన్నారు. ప్రజలందరూ నిబంధనలు పాటించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## మాకీ కూలీ గిట్టటం లేదు...

### జాతీయ రహదారిపై కూలీలు ధర్నా

### నిలిచిన ట్రాఫిక్..ఎమ్.పి.డి.ఒ హామితో ధర్నా విరమణ

**అశ్వారావుపేట ఆగస్ట్ 25( విజయం న్యూస్):** మాకీ కూలీ గిట్టటం లేదని ఉపాది హామి కూలీలు గురువారం నాడు మండలపరిషత్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. వివరాలలోకి వెళ్లితే ఉపాధిహామీ కూలీలు



తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేట మండలంలో పేరాయి గూడెం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులకు తీసుకువెళ్లి పనులు చేయించుకొన్నారు. తీరా పే స్లిప్ లు ఇచ్చేసరికి తక్కువ అమౌంట్ కొట్టి ప్లే స్లిప్పులు ఇచ్చారని అగ్రహం వ్యక్తం చేసారు.కనీస కూలీ లేకుండా ఒకరోజు కూలి అంత తక్కువగా ఇస్తే ఈ పెరిగిన రేట్లలో మేము మా కుటుంబ సభ్యులు ఎలా బతకాలి అని ప్రశ్నించారు ఉదయం తీసుకెళ్లేటప్పుడు వాహనాలపై తీసుకువెళ్లి వచ్చేటప్పుడు అక్కడే వదిలేసి వచ్చేస్తున్నారని అంత దూరం నుంచి మేము మా పనిముట్లు తో నడిచి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే మేము మా సమస్యలు మొత్తం తీర్చి మాకు న్యాయం చేయాలని కోరుతు ఈ జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్నామని వారు తెలిపారు.ఈ ధర్నాతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో, పేరాయిగూడెం సెక్రెటరీ, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. తప్పకుండా న్యాయం చేస్తామని సర్దిచెప్పి ధర్నాను విరమింప చేశారు.

## దిశ దినకర్మకు హాజరైన మట్టా దయానంద్, మువ్వ విజయ్ బాబు.

**తల్లాడ ఆగస్టు 25 విజయం న్యూస్:** తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామంలో టిఆర్ఎస్ మండల నాయకులు ప్రముఖ మట్టమ్మ భోజన హోటల్ అధినేత సరికొండ వీరంరాజు ఇటీవలే మరణించగా గురువారం నిర్వహించిన దశ దీన కర్మకు ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డిసిసిబి



మాజీ చైర్మన్ మట్ట విజయ్ బాబు హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడు వీరంరాజు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు, ప్రజాసేవలో ముందుండి ప్రజల అవసరాలు తీర్చిన వ్యక్తిగా వీరంరాజు పేరు గడించారని కొనియాడారు. వీరంరాజుతో ఉన్న సాహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఒకే దేశం....ఒకటే ఎరువు

పిఎమ్ కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు

వ్యవసాయం లో పెను మార్పులకు శ్రీ కారం కేంద్రం ఉత్తర్వులు

అన్ని సౌకర్యాలు ఒక చోటే

**అశ్వారావుపేట ఆగస్ట్ 25 (విజయం న్యూస్):** ఒక దేశం... ఒకటే ఎరువు అనే నినాదంతో ఇకపై ఎరువులన్ని ఒకే బ్రాండ్ పేరుతో లభించనున్నాయి.ఆమేరకు కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.

**పి.ఎమ్.బిజెపి పథకం ఏర్పాటు**

కేంద్రం తాజాగా జారీ చేసిన ఉత్తర్వలు ప్రకారం వ్యవసాయంలో కేంద్ర ప్రభుత్వానిదే ప్రధాన పాత్ర అని రైతులకు సులభంగా చెప్పేలా కేంద్రం రెండు కొత్త పథ కాలను తాజాగా అమల్లోకి తెచ్చింది. ‘ ఎరువులన్నింటికీ ఒకటే బ్రాండు ఉంటుంది. దీనిని ప్రధానమంత్రి భారతీయ జన ఉద్వారక్ పరియోజన(పీఎంబీజేపీ)గా వ్యవహరిస్తారు. అలాగే గ్రామస్థాయిలో ఎరువుల దుకాణాలు ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా ఆవిర్భవిస్తాయి.

**ఎప్పుడూ... ఎలాగ?**

అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతారు.పీఎంబీజేపీ ప్రకారం అన్ని రకాల ఎరువులను అయా కంపెనీలు ఇక ఒకటే బ్రాండుపేరుతో మార్కెట్లో అమ్మాలి. భారత్ యూరియా, భారత్ డీఏపీ, భారత్ మ్యూరేట్ ఆఫ్ ఫొటాష్(ఎంఓపీ), భారత్ ఎన్పీకే.. ఇలా ఉంటుంది.. ఇంతకాలం ఒక్కో కంపెనీ ఒక్కో పేరుతో ఎరువులను తమ తమ ప్రత్యేక బ్రాండ్లతో విక్రయిస్తున్నాయి. ఇక నుంచి అలా కుదరదని కేంద్రం స్పష్టం చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు నుంచి ‘భారత్ బ్రాండు పేరుతో ముద్రించిన ఎరువు లను మార్కెట్లో విక్రయించడం ప్రారంభించాలని స్పష్టం చేసింది.అయితే ఇప్పటికే మార్కెట్లో ఉన్న పాత బ్రాండ్ల బస్తాలన్నింటినీ డిసెంబరు 31లోగా అమ్మేయాలని ఆదేశించింది.. ఆ తరువాత ఇక ఎక్కడా పాత పేర్లతో ఎరువు బస్తా సంచులు మార్కెట్లో కనపడకూడదని స్పష్టం చేసింది. “భారత్” అనే బ్రాండువే ఉండాలని అని వివరించింది. యూరియా బస్తా అయితే ఆ సంచిపై ఒకవైపు. మూడొంతుల భాగం ‘భారత్ యూరియా, ప్రధాన మంత్రి భారతీయ జనఉర్వారక పరియోజన’ అని ముద్రించాలి. మిగిలిన భాగంలో ఆ ఎరువు ఉత్పత్తి. చేసే కంపెనీ వివరాలు ఉండాలని సూచించింది.

**ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన కేంద్రాలు ఏర్పాటు**

ఎరువుల చిల్లర విక్రయ దుకాణాల్లో రైతులకు ఇక అన్ని రకాల సేవలు అందించడానికి ‘ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేందజార’ (పీఎంకేఎస్ కే) అనే పథకాన్ని అమల్లోకి తెస్తూ కేంద్ర ఎరువుల శాఖ మరో ఉత్తర్వు జారీచేసింది. వన్ స్టాప్ షాప్ పేరుతో మోడల్ ఎరువుల దుకాణాల్లోకావల్సినవన్నీ లభించేలా చూడాలని సూచించింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి వాటిని నిర్ణీత ధరలకే అమ్మాలని నిర్దేశించింది.. భూసార, విత్తన, ఎరువు నాణ్యత పరీక్షలు చేయాలి. వ్యవసాయానికి అవసర మైన అన్ని రకాల పరికరాలు అమ్మేలా చూడాలని. సాగులో మేలైన పద్ధతులను పాటించేందుకు అవసర మైన సలహాలు, సూచనలు ఈ కేంద్రాల్లో రైతులకు ఇవ్వాలని స్పష్టంగా తెలిపింది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే పథకాల



సమాచారాన్ని కూడా అందించాలి అని సూచించింది

**కాలపరమితి.....సౌకర్యాలు**

దేశంలో మొత్తం 3.30 లక్షల ఎరువుల దుకాణాలున్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా స్థాయిలో 864 దుకాణాలను వచ్చే అక్టోబరు 2 నాటికి ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం’గా మార్చాలని ఆదేశించింది.అదేవిదంగా

మొదటి దశలో నవంబరు 2022 నాటికి 31,460, జన వరి(2023) నాటికి 1,82,126, మూడో దశలో వచ్చే ఫిబ్రవరి ఖరుకల్లా మిగిలిన 1,16,049 దుకాణాలను ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.. గ్రామస్థాయిలో అయితే 150, మండల స్థాయిలో 200, జిల్లా స్థాయిలో 2 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ దుకాణం ఉండాలని. ఎ మండల, జిల్లాస్థాయి దుకాణాల్లో స్మార్ట్ టీవీ, ఇంటర్ నెట్ సదుపాయంతో ఉండాలని వ్యవసాయ సంబంద చిత్రాలను టీవీలో ప్రదర్శించాలని తెలిపింది..

**కిసాన్.కి బాత్**

కిసాన్ కీ బాత్ పేరుతో ప్రతీ నెల రెండో శనివారం చుట్టుపక్కల ప్రాంతాల రైతులతో అక్కడ సమావే శాలు ఏర్పాటుచేయాలి. ఈ సమావేశాల్లో ఏం చర్చించాలనే అంశాలతో కేంద్ర ఎరువుల శాఖ నెల వారీ క్యాలెండర్ను విడుదల చేస్తుందని తెలిపింది.

ఆ ప్రతీ దుకాణానికి వచ్చే ఆదర్శ రైతులతో ‘కిసాన్ సమృద్ధి బృందం’ పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని అన్ని రకాల వ్యవసాయ సంబంధ సమాచారాన్ని పంచుకోవాలని సూచించింది.

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సమస్యలపై ఆరా!

**తిరుమలాయపాలెం, ఆగస్టు 25 (విజయ న్యూస్):** తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామపంచాయతీలో గల సుబ్లేడు సెక్స్ రోడ్డు వద్ద గిరిజన సంక్షేమ హాస్టల్లో సమస్యల వల యంగా మారింది గురుకుల పాఠశాలలో 450 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారు ఈ సందర్భంగా పిడిఎస్యు పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్రెపాటి రమేష్, గోకినపల్లిమస్తాన్, మాట్లాడుతూ, విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని నాసిరకమైన మెనూ ప్రకారం వారికి భోజనం కల్పించకుండా చదువుకునే విద్యార్థులకు తోటి విద్యార్థుల చేతనే భోజనాలు కూరలు మజ్జిగ లాంటివి సప్లై చేపిస్తు పని వారిగా వాడుకుంటున్నారని ఇలాంటి దుర్మార్గం పని మానుకోవాలని స్థానిక సిబ్బందిని హెచ్చరించారు స్నానాల గదులు టాయిలెట్స్ పరిస్థితి అధ్వానంగా ఉన్నదని దూర ప్రాంతాల నుండి తల్లిదండ్రులను కుటుంబసభ్యులను వదిలి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థుల పట్ల సరైన భోజనం పెట్టక అమానుషంగా ప్రవర్తించడం సరికాదని విద్యార్థులకు మెరుగైన భోజనం నాణ్యమైన విద్యను అందించీ వారి భవిష్యత్తు కాపాడాలని వసతి గృహంలో విద్యార్థుల జీవన పరిస్థితి ఘోరంగా ఉందని మురికి కంపు వాసనతో కూడుకొని ఉన్నది కాంపౌండ్ వాల్ లేక ఊరికి చివరన ఉన్నటువంటి హాస్టల్లో అడవి జీవరాసులు వచ్చే ప్రమాదం ఉన్నందున కనీసం సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేనటువంటి పరిస్థితులను కలెక్టర్ తక్షణమే గిరిజన గురుకుల బాలుర వసతిగృహం సందర్శించి పరిశీలన చేసి మౌలిక వసతులు కల్పించాలని లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పికిటింగ్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు ఎస్.కె సుభహాన్, గొర్రెపాటి మల్లేష్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఖమ్మం జిల్లా నాయకులు రాచ బంటి ఉపేందర్, బుర్ర తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.



## వీరంరాజుకు నివాళులర్పించిన మాజీ మంత్రి తుమ్మల

**తల్లాడ ఆగస్టు 25 విజయం న్యూస్:** తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హెూటల్ యజమాని సరికొండ వీరంరాజు ఇటీవల గుండె నొప్పితో మృతి చెందారు. గురువారం ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరై వీరంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, మాజీ సొసైటీ చైర్మన్ దూండేటి వీరారెడ్డి, బుద్ధి సాగర్, కొమ్మినేని వెంకటేశ్వరరావు ( కె.వి) సామినేని రామ అప్పారావు, చల్లగుండ్ల నరసింహారావు, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, గణేష్ల రవి, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, ఎంపీసి కొమ్మినేని ప్రభాకర్ రావు, మాజీ ఎంపీపీ రాంపల్లి రాము, వేంశెట్టి నాగన్న, యుగంధర్, వీరం రాజు కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ సరికొండ వెంకట పద్మావతి, అప్పలరాజు, శ్రీనివాసరాజు, చంపల రాజు, తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాలు

**బూర్గంపహాడ్, ఆగష్టు25 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాలు లో



భాగంగా సామాజిక న్యాయవేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోడె బోయిన రవి మాట్లాడుతూ 1978లో మొరార్జీ దేశాయి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు సమర్పించే ఉద్దేశంలో బీసీల స్థితిగతులపై బీసీ మండల్ చైర్మన్ కమిటీలు వేశారు.కానీ అప్పటి ప్రభుత్వం ఆ కమిటీ వేదికలను 10 సంవత్సరాలుగా తొక్కి పట్టి బీసీలకు రిజర్వేషన్లకు ఇవ్వడం వల్ల సమర్థత దెబ్బతింటుందని సమర్థత పేరుతో అగ్రకులాల కుట్ర లలో భాగంగా యూనివర్సిటీ లలోని అగ్రకులాలు విద్యార్థుల ఉద్యమాన్ని చేయటం దుర్మార్గమైన చర్యలుగా భూపాల్ రావు అభివర్ణించారు.ఈ సమావేశంలో అగ్రకులాలు ఎన్ని కుట్రలు చేస్తూ ఈ ఉద్యమాలు చేసినప్పటికీ బీసీలపై వారికున్న వ్యతిరేకతను ఎప్పటికప్పుడు వ్యక్త పరుస్తూ బీసీల ఐక్యతకు కృషి చేయడం జరిగింది అని మూలంగా వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్లో ఆగస్టు 7 1990లో బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టడం బీసీలకు శుభదినంగా బీసీలు భావించారని జిల్లా అధ్యక్షుడు కోడే బోయిన రవి అన్నారు.

### శశికళ కుటుంబానికి

## క్వింటా బియ్యం వితరణ

### జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో వితరణ

**బూర్గంపహాడ్, ఆగష్టు 25(విజయం న్యూస్):** మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన నిరుపేదరులైన శశికళ కుటుంబానికి జాతీయ మాల మహానాడు బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ ఆధ్వర్యంలో క్వింటా బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు మండల



అధ్యక్షులు పిల్లి రవి వర్మ మాట్లాడుతూ స్వచ్ఛంద, దాతల సహకారంతో ఈ బియ్యాన్ని అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలు గోవింద్, నవీన్, బాలకృష్ణ, అశోక్, రవీందర్, రామిరెడ్డి, లక్ష్మణరావు కు ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో తమ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, పుట్టి నరసింహారావు, జాతీయ మాల మహానాడు జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య , జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# "విజయం వార్తకు స్పందించిన సిపిఎం బృందం"

### పురుగుల భోజనం పెడుతున్న ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాల సందర్శన

**తిరుమలాయపాలెం, ఆగస్టు 25 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని పత్రికలలో వచ్చిన విషయం తెలుసు కున్న సిపిఎం ప్రతినిధి బృందం గిరిజన గురుకుల వసతి గృహమును సందర్శించి విద్యార్థులు పడుతున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది విద్యార్థులు తమ సమస్యల గోడును విన్నవించుకున్నారు అన్నంలో పురుగులు వస్తున్నాయని గురుకుల పాఠశాలలో 450



మందికి విద్యార్థులకు ఆరుగురు మాత్రమే వంట చేస్తున్నారని అందులో వంట మాస్టర్ లేడని తినటానికి రుచికరంగా లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు ఆవేదనతో వివరించారు రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం దుస్తులు ఇవ్వడం లేదని తాగటానికి మంచినీళ్లు లేక ఒక్క బోరుతోనే కాలం వెళ్ళదీస్తున్నామని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు స్నానం చేసిన నీళ్లు బయటకు వెళ్లడానికి సైడ్ డ్రేను సరిగా లేక వ్యర్థపు నీరు నిలిచి దుర్వాసన వస్తుందని వంటగది పక్కనే నీరు నిలిచి దుర్వాసన రావడం మేము భరించలేక పోతున్నామని వంట క్యాటరింగ్ సిబ్బంది తెలిపారు గురుకుల పాఠశాలలో ఫ్యాన్లు కూడా సరిగా లేవని పేరుకు మాత్రమే గురుకుల పాఠశాల అని"పైన పటారం లోన లొటారం" అన్నట్లుగా ఉందిని వర్కర్లు విద్యార్థులు అంటు సమస్యలు తెలుసుకోవడానికి వచ్చిన సిపిఎం బృందానికి తెలిపారు ఈ బిల్డింగ్ కట్టిన కాంట్రాక్టర్ వాటర్ లైన్ పైపులను సరిగా వేయకపోవడం వల్ల నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం పైన బాత్ రూమ్ లో వాడిన నీరు క్రిందకు వెళ్లకుండా మొత్తం మీరు గదులలోకి ప్రవహిస్తున్నాయని తెలిపారు అన్నం పూర్తిగా ఉడకటం లేదని ఉడికి ఉడకని అన్నం తిని కడుపు నొప్పితో బాధపడుతున్న వసతి గృహంలో ఏఎన్ఎం కూడా లేదని ఈ విషయమై ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయగా నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థులు వాపోయారు హాస్టల్ చుట్టూ



ఉన్న ఖాళీ స్థలం మొత్తాన్ని లెవలింగ్ చేసి ఫ్లోరింగ్ చేయించాలని వసతి గృహానికి రక్షణగా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని తెలిపారు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షాన విద్యార్థులను తీసుకొని వినూత్న రీతిలో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని కలెక్టర్ ఎమ్మెల్యే అధికారులు చొరవ తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, డిమాండ్ చేశారు ఈ సమస్యలను ప్రిన్సిపాల్ మధుసూదన రెడ్డి తో చర్చించామని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించాలని ఆయన కోరారు కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి వ షేపొంగు వీరన్న, బింగి రమేష్, ధర్మాచారి, తంగెళ్ల రమేష్, ఉపేందర్, బానోత్ సిద్ధార్థ, ఎర్ర నాగుల వీరయ్య, బదావత్ నరేందర్, ఆంగోత్ సురేష్, మంగ్య నాయక్, ఎతాకుల సత్యం, మండల సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో పాఠశాలను సందర్శించిన ఎంపీఓ తోట తులసీరామ్

**చంద్రుగొండ ఆగష్టు25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాల మేరకు గురువారం చంద్రుగొండ మండల పంచాయతీ అధికారి తోట తులసీరామ్ చంద్రుగొండ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ లక్ష్మయ్య పాఠశాల ఎదురుగా ఉన్న షాపుల యజమానులు పాఠశాలలో వ్యర్థాలు వేయటం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని. అలాగే ఆటోలు, రిక్షాలు, పాఠశాల ఎదురుగా నిలపడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ విషయంపై వెంటనే నివేదిక ఇవ్వాలని మండల పంచాయతి అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో పాఠశాలను మండల పంచాయతీ అధికారి సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఎలాంటి వ్యర్థాలు కానీ. అపరిశుభ్రత కానీ కనిపించలేదు. అక్కడినుండి షాపులు వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్కడ ప్రతి షాపులో తడి చెత్త పొడి చెత్త డబ్బాలు వినియోగిస్తూ కనిపించారు. షాపులో యజమానులు మేము ఇప్పటివరకు ఎలాంటి చెత్తను పాఠశాలలో వేయలేదని ప్రతిరోజు మాకు కేటాయించిన డబ్బాల్లో చెత్తను వేస్తూ పంచాయతీ ట్రాక్టర్ రాగానే అందులో చెత్తను వేస్తున్నామని తెలిపారు. అక్కడి నుంచి ఆటో రిక్షా కార్మికుల వద్దకు వెళ్లి పాఠశాలలోని విద్యార్థులు మీ వల్ల ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదు వచ్చిందని ఇక్కడి నుంచి ఆటోలు తొలగించాలని తెలియజేశారు. వెంటనే ఆటో కార్మికులందరూ ఈ ఆటో అడ్డా 20 సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటుందని. ఏ రోజు కూడా తమవల్ల విద్యార్థులు గాని ఉపాధ్యాయులు గాని ఇబ్బందులు పడలేదని. పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా తమ అడ్డా వారు పిల్లలను ప్రోత్సహించడానికి ఏదో ఒక సహకారం అందిస్తున్నామన్నారు. ఇక్కడ కొంతమంది అతనిని ప్రోత్సహించి తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని తెలిపారు. ఆదివాసి సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆదివాసీలు తమ జెండాను ఎన్నో ఏళ్లుగా అక్కడ ఎగరవేస్తున్నామని ఇటీవల దిమ్మె పూర్తిగా దెబ్బతినడంతో కొత్త దిమ్మెను కొట్టుకోవడం జరిగిందన్నారు. ఆదివాసీలకు దైవ సమానమైన జెండా దిమ్మెను తొలగించాలని పాఠశాల చైర్మన్ అనడం ఆదివాసీల మనోభావాలు దెబ్బతీయడమే అన్నారు. పాఠశాల చైర్మన్ గిరిజనుల మనోభావాలు దెబ్బతీయడమే కాకుండా గిరిజనులను అవమానపరిచే విధంగా ఉందని మరోసారి ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబమన్నారు.. ఇదే విషయంపై పంచాయతీ అధికారి మాట్లాడుతూ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించడం జరిగిందని పాఠశాల పరిసరాలలో చెత్త గాని ఇలాంటి వ్యర్థాలు గాని లేవన్నారు. అలాగే ప్రహరీ గోడకు అవతల పక్క ఉన్న షాపుల యజమానులతో మాట్లాడటం జరిగిందని పాఠశాలలో ఎలాంటి వ్యర్థాలు వేయడం లేదని వ్యర్థాలు అన్నిటిని పంచాయతీ ట్రాక్టర్ లో వేస్తున్నట్లు తెలిపారన్నారు. ఆటో యూనియన్ నాయకులు 20 సంవత్సరాల నుంచి అక్కడే వారి అడ్డాని కొనసాగిస్తున్నారని. దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను కూడా తనకు అందజేయడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా రాసి పంపనున్నట్లు తెలిపారు.

## కలెక్టర్ అనుదీప్ కలిసిన అశ్వాపురం జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ గోపి రెడ్డి



**అశ్వాపురం ఆగస్టు 25 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా గోదావరి ముంపునకు గురైన ఇళ్లకు తక్షణ సహాయం కింద మంజూరైన పదివేల రూపాయలు చాలామంది బాధితుల బ్యాంకులలో డబ్బులు పడలేదని కలెక్టర్ కలిసి విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు బ్యాంకుల్లో డబ్బులు పడేవిధంగా చూడమని కోరారు. దీనికి కలెక్టర్ అనుదీప్ సానుకూలంగా స్పందించి తప్పకుండా సాధ్యమైనంత త్వరగా బ్యాంకుల్లో డబ్బులు పడేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

# సారపాకలో నిత్యావసర సరుకుల పంపిణీ

### రాజ్యసభ సభ్యులు ఎంపీ బండి పార్థసారథి రెడ్డి సహకారంతో గోదావరి ముంపు ప్రాంత బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన బూర్గంపాడు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, ఆగష్టు 25(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలోని గాంధీనగర్ ఏరియాలో రేగా కాంతారావు ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహకారంతో గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు బియ్యంతో పాటుగా పలు రకాల నిత్యవసర సరుకులను ముంపు బాధితులకు బూర్గంపాడు మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేగా కాంతారావు,ప్రజలకు ఏ కష్టాలు వచ్చిన తక్షణమే వారి కష్టసుఖాలను తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరిస్తున్నారని, వారి తెలియజేశారు, రేగా కాంతారావు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు, గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు రాజ్యసభ సభ్యులు ఎంపీ బండి పార్థసారథి రెడ్డి సహకారంతో కోటి రూపాయలతో పినపాక నియోజకవర్గం లో 13 వేల కుటుంబాలకు బియ్యంతో పాటు సరుకులు పంపిణీ చేయడం జరిగిందని ప్రజలకు తెలియజేశారు, భవిష్యత్తులో గోదావరి వరద ఉధృతకి గ్రామాలు మునగడం వలన ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ



చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, టిఆర్ఎస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి. శ్రీహరి, టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ పవన్ ప్రధాన కార్యదర్శి గుల్ మొహమ్మద్, పినపాక నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, సారపాక టౌన్ టిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సోము చైతన్య రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిట్ర సాయిబాబా, బెజ్జంకి కనకాచారి,గాంధీ నగర్ మణి, తుమ్మల.కిరణ్,చట్టు.అంజనేయులు,వీరయ్య,కళ్యాణ్,మోహన్,సొసైటీ డైరెక్టర్ శ్రీను,చిరంజీవి, క్రిష్ణ,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం మైనారిటీ మండల ఉపాధ్యక్షులుగా

# సయ్యద్ బాజీ బాబా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ జావీద్

**అశ్వాపురం, ఆగస్టు 25, (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనల



మేరకు ముస్లిం మైనారిటీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం అధ్యక్షుడు ఎస్కే నయిమ్ అధ్యక్షతన గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపిపి కంచుగట్ల వీరభద్రం, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ సమక్షంలో ముస్లిం మైనారిటీ మండల ఉపాధ్యక్షులుగా సయ్యద్ బాజీ బాబా, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ జావీద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టారని గుర్తుచేశారు. దర్గాలు, మసీదుల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషిచేసింది కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేసీఆర్ తగిన నిధులు కేటాయించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి, ఓటు వేసి టీఆర్ఎస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ, యువజన విభాగం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# పులిపాటి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి: నున్న

**ఏన్కూరు, ఆగస్ట్ 25(విజయం న్యూస్):** పులిపాటి నాగేశ్వరరావు ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆరికాయలపాడు




సీపీఎం గ్రామ శాఖ సభ్యుడు అమరజీవి కామ్రేడ్ పులిపాటి నాగేశ్వరరావు సంస్మరణ సభ గురువారం గ్రామ ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరావు అధ్యక్షతన ఆరికాయలపాడులో జరిగింది. ఈ సభలో నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ పులిపాటి నాగేశ్వరరావు విక్రమ్ నగర్ ప్రాంతంలో జరిగిన భూపోరాటంలో చురుగ్గా పాల్గొన్నాడని నాగేశ్వరావు మృతి పార్టీకి వారి కుటుంబానికి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రజలకు ఏ అవసరం వచ్చినా సేవలు అందించేవాడని ఆయన అన్నారు. నాగేశ్వరరావు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరావు, సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఆరికాయల పాడు సర్పంచ్ దుగ్గిరాల ముత్తమ్మ, శాఖ కార్యదర్శి ఉదరపు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు హనుమంత రెడ్డి, పొరల నాగేశ్వరావు, దొంతబోయిన కృష్ణ, గద్దలగూడెం సర్పంచ్ పుల్లురు వెంకటేశ్వర్లు, పార్టీ మండల కమిటీ సభ్యులు కాలసాని సాయి, కూరపాటి నరసింహారావు, షేక్ జానీ, గ్రామీణ వైద్యులు పి శ్రీనివాస రావు, రామారావు నాగరాజు, ఈ కుటుంబ సభ్యులు గుడ్ల రాము, చెరుకు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# భారజల కర్మగార ఉద్యోగుల నిరాహార దీక్ష

**అశ్వాపురం,ఆగస్టు 25 (విజయం న్యూస్):** మండల కేంద్రం లో భారజల కర్మాగారం ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు,సాసా అసోసియేషన్ నాయకుల ఆద్వర్యంలో కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న డి ఎ ఇ నిబంధనలను సవరించాలని కోరుతూ

కార్మిక సంఘాలతో అధికారులు చర్చలు జరపాలని 12గంటల నిరాహార దీక్ష చేపట్టారు. 2009కి ముందున్న విధానాన్ని అమలు పరుచాలని,ఉద్యోగుల నిరసన తీవ్ర తరం కాకముందే సమస్య ను పరిష్కారం చెయ్యాలని, యాజమాన్యం జులై 1 2022 నుండి సవరించి డిపార్ట్మెంట్లో పని చేస్తున్న టెక్నీషియన్స్, సైంటిఫిక్ అసిస్టెంట్, నర్సింగ్ స్టాప్, ఫైర్ స్టాప్, ఫార్మసిస్ట్ లు, వర్క్ అసిస్టెంట్లు తదితర విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు నష్టం చేకూర్చే విధానాన్ని తీసుకువచ్చిందని దీనిపై అణుశక్తి ఉద్యోగులు,అణు ఇంధన సంస్థ లో పనిచేస్తున్న అన్ని ఉద్యోగ కార్మిక సంఘాలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పెడచెవిన పెట్టడం సరైన పద్ధతి కాదని అన్ని సంఘాలు ముంబైలో సమావేశమై డిఎఇ కర్మాగారంలో నాయకత్వం వహిస్తున్న ఎంప్లాయిస్ అసోసియేషన్, సూపర్వైజర్ స్టాప్ అసోసియేషన్ లు సంయుక్తంగా యాజమాన్యం మొండివైఖరిని ఖండించాయన్నారు. నిరసన తీవ్రతరం కాకముందే యాజమాన్యం చర్చలు జరపాలని 2009కి ముందు ఉన్న ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని అన్నారు. ఈ నిరాహార దీక్షలో ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బి సీతారాములు ఉపాధ్యక్షులు ఎం వెంకట్ రెడ్డి కీర్తి శ్రీనివాస్ రాజేందర్ సిహెచ్ బాల రామ్మూర్తి సూపర్వైజర్ స్టాప్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం రమేష్ విష్ణువర్ధన్ రావు మోహన్ బాబు శేషగిరి ప్రభాస్ లు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షకు మండల ఏఐటీయూసీ నాయకులు రాయపూడి రాజేష్ క్రాంతి కిరణ్ రెడ్డి అరవింద్ ఉదయ్ లు సంఘీభావం తెలియజేశారు.

# పిల్లలకు నోటు పుస్తకాలు, క్రీడా సామాగ్రి పంపిణీ

**అశ్వాపురం ఆగస్టు 25 (విజమ్ న్యూస్):** అశ్వాపురం మండలం మల్లెలమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మణుగూరు నాసిరెడ్డి వినయకుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు క్రీడాసామాగ్రి పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు



ముఖ్య అతిది గా పాల్గొన్నారు. మణుగూరు కు చెందిన శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తన కుమారుడు వినయకుమార్ రెడ్డి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పేద విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పలురకాల క్రీడసామాగ్రి ని అందజేసారు. ఈ సందర్భం గా జడ్పీటీసీ పోసం నరసింహారావు మాట్లాడుతూ వినయకుమార్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. పేద విద్యార్థుకు అండగా సహాయపడుతున్న విజయ భాస్కర్ రెడ్డి ని అభినందించారు. విద్యార్థులు ఇష్టం తో చదువు కుని ఉన్నత స్థాయికి రావాలని ఆయన కోరారు. మనిషి జీవితానికి విద్య చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తమ కుమారుని జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు తమకు తోచిన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు టి. పద్మజ మాట్లాడుతూ తమ పిల్లలకు అవసరమైన నోటేపుస్తకాలు.,ఆటవస్తువులు అందజేసినందుకు ట్రస్ట్ నిర్వాహకులు విజయభాస్కర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి క్రిష్ణవేణి,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమసాగర్, ఉపాధ్యాయురాలు హీరానా, అంగన్ వాడి టీచర్ రెడ్డి అరుణ., సీనియర్ జర్నలిస్ట్ లు పి.వెంకట్., ఎస్ గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీని కలిసిన మాజీ మంత్రి తుమ్మల

**కృష్ణయ్యను హత్యచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కృష్ణయ్య కుటుంబానికి రక్షణ కల్పించాలని వినతి**

**(ఖమ్మం రూరల్-విజయంన్యూస్):** ఖమ్మం పోలీసు కమిషనర్ విష్ణు వారియర్ ను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కలిశారు. తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన విచారణ వేగవంతం చేయాలని కోరారు.తమ్మినేని కృష్ణయ్యను హత్య చేసిన నేపథ్యంలో రాజకీయంగా ప్రజాప్రతినిధిగా ఉన్న కోటేశ్వరరావు భార్య మంగతాయమ్మ, ఆయన కుమారుడు నవీన్ లకు వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని సిపి విష్ణు వారియర్ ని కోరిన తుమ్మల కోరారు. ఖమ్మం రూరల్ మండలంలోని తెల్ధారుపల్లి లో తమ్మినేని కృష్ణయ్య దశ దిన కర్మ కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి భారీగా టిఆర్ఎస్, కృష్ణయ్య అభిమానులు తరలివస్తున్నారు.తెల్ధారుపల్లి లో పోలీస్ బందోబస్తు కొనసాగుతుంది. అయితే కృష్ణయ్యను హత్య చేసిన నింధితులను పోలీసులు ఇప్పటికే 8మందిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. కాగా మాజీ మంత్రి తుమ్మల దోషులకు శిక్షపడాలని వినతి చేయడం గమనర్హం. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, సాధు రమేష్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, రామసహాయం వెంకట్ రెడ్డి, బండిజగదీస్ తదితరులు హాజరైయ్యారు.

# నీటి తొట్టిలో పడి 23 సంవత్సరాల బాలిక మృతి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 25 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోగల జూపెడ గ్రామంలో గురువారం తెల్లవారుజామున మానస (23) సంవత్సరాల బాలిక ప్రమాదవశాస్తూ నీటి తొట్టిలో పడి మృతి చెందింది వివరాల్లోకెల్లగా మట్టే నిర్మల



గురవయ్య కుమార్తె ఉదయం తెల్లవారి లేవగానే ఇంటిముందు అందంగా చాన్పుచల్లి ముగ్గులేసు కొనుటకు ఆనందంతో హడావుడిగా నీటి హౌస్ దగ్గరకు వెళ్ళింది ఆమెకు పుట్టుకతో మూర్చ వ్యాధి ఉండటంవల్ల హౌస్ లో నుండి నీళ్లు త్రోడుతున్న సమయంలో మూర్చ రావడంతో నీటి తొట్టిలో తలక్రిందులుగా పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగిందని తెల్లవారి ఉదయం సమయం అయినందున ఎవరు చూడలేక పోయారని తల్లి గర్భశోకంతో తల్లడిల్లిపోయింది తండ్రి గురువయ్య మరణించడంతో కూతుర్ని తీసుకొని హైదరాబాదులో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది ఈమధ్య కాలంలోనే జూపెడ గ్రామానికి వచ్చి వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ తల్లి కూతురు జీవనం కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ప్రజలు మట్టె నిర్మలను ఓదార్చి సోక సముద్రంలో మునిగారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్

**వైరా ఆగస్టు 25 ( విజయం న్యూస్):** ఈరోజు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు



వైరా శాసనసభ్యులు. లావుడియా రాములు నాయక్ చేతుల మీదగా వైరా వైరా రూరల్ కొణిజర్ల మండలానికి చెందిన 51చెక్కులు .విలువ 15లక్షల రూపాయలు లిలబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయటం జరిగిందిలి ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు ధర్నా రాజశేఖర్ టీఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు, బొర్రా రాజశేఖర్ వైస్ చైర్మన్ రాష్ట్ర మార్కెపెడ్, సూతకాని జైపాల్ వైరా మున్సిపాలిటీ చైర్మన్, ముళ్ళపాటి సీతారాములు మున్సిపాలిటీ వైస్ చైర్మన్, వేల్పుల పావని MPP వైరా, నంబూరి కనకదుర్గ జడ్పిటిసి వైరా, లాల్ మహమ్మద్, శ్రీమతి సౌజన్య ఎంపిటీసీ, వేమిరెడ్డి విజయలక్ష్మి గన్నవరం సర్పంచ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతన్నల అభ్యున్నతికి టీ.ఆర్.ఎస్ సర్కారు పెద్దపీట

- రైతు బంధు, రైతు బీమా పథకాలు దేశానికే ఆదర్శం.
- వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.
- ముష్టికుంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు
- జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో సుమారు 350 ఎకరాల సాగుకు తీరిన విద్యుత్ కష్టాలు
- గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతుల్లో ఉత్సాహం నింపిన లింగాల కమల్ రాజు.





**బోనకల్/ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 25(విజయంన్యూస్):** రైతన్నల అభ్యున్నతికి టీ.ఆర్.ఎస్ సర్కారు పెద్దపీట వేసిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో రైతుల వ్యవసాయ పనులు కోసం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లేక ఇబ్బందులు పడుతున్నారు ఇదే విషయాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తీసుకువెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేపించారు అందుకు దాదాపుగా 71 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సుమారుగా 350 ఎకరాల సాగుకు ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నారు కాగా గురువారం నాడు స్థానిక ప్రజాప్రతినిధులతో



కలసి ఆ ట్రాన్స్ఫార్మర్ ను జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేవని కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని నేడు ఆ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. వ్యవసాయ పనులు కోసం 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కేంద్రం ఇబ్బందులు పెడుతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముందుగా గ్రామానికి చేరుకున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కు రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో లింగాల కమల్ రాజు స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతుల్లో ఉత్సహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జావిద్ పుట్టిన రోజు వేడుకలు

**కెక్ కట్ చేసి స్వీట్లు తినిపించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు**

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 25(విజయంన్యూస్):** సిటీ కాంగ్రెస్ కమిటీ, జావిద్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ జన్మదిన వేడుకలు గురువారం ఖమ్మం నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.జావిద్ అన్న యువసేన ఆధ్వర్యంలో రెడ్ హిల్స్ లో మహమ్మద్ జావిద్ గారి నివాసం వద్ద బాణాసంచా కాల్చి కేక్ కట్ చేపించి ఘనంగా



నిర్వహించారు, అనంతరం సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లో సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జన్మదిన వేడుకలు జరిపారు, జన్మదినం పురస్కరించు కొని శాంతికి చిహ్నంగా పావురాలను ఎగరవేశారు,తర్వాత నగర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అబ్బాస్ గారి ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ జావిద్ పాల్గొని రక్తదానం చేశారు, వారి తో పాటు పెద్ద ఎత్తున యువకులు నాయకులు కార్యకర్తలు పాల్గొని వారు రక్తదానం చేశారుఈ కార్య క్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు మాట్లాడుతూ మహమ్మద్ జావిద్, కరోనా సమయంలో లాక్ డౌన్ చేసినపుడు వలస కూలీల తరలింపు విషయం లో వారికి వాహనాలు ఎర్పాటు చేసి వారి గమ్య స్థానాలకు చేర్చిన మహా మనిషి అని కొనియాడారు అదే విధంగా



పాలేరు నియోజక వర్గ నాయకులు రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ జావిద్ సేవలను గుర్తు చేశారు పేదలకు బియ్యం పంపిణీ మరియు ప్రతి కార్యకర్తలకు అండగా నిలవాలని తెలిపారు ఈ కార్య క్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, వైరా నియోజక వర్గ నాయకులు బాణోత్ బాలాజీ, మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దిరిషాల చిన్న వెంకటేశ్వర్లు, మారం కరుణాకర్ రెడ్డి,కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణ, రఘునాథ పాలెం మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ, కొంటే ముక్కుల నాగేశ్వర్ రావు,ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.